# ఈనెల 23నఇల్లందులో.....ప్రకృతి ఆరోగ్యసభలు



ఇల్లందు ఎన్ 45 న్యూస్ : ఏప్రిల్ 21: ఈనెల 24న జరగబోయే ప్రకృతి ఆరోగ్య మహాసభలను విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్ట్, ప్రకృతి ఆరోగ్య హెచ్ఆర్ ఆక్యుఫంక్షన్ లింగాల వెంకన్న సోమవారం తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాలోజీ అవార్డు గ్రహీత జి జయరాజు, పట్టణ ప్రముఖులు పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణకు సంబంధించి అనేక అంశాలు మరుగున పడుతున్నాయని అన్నారు. ప్రజలకు వచ్చే జబ్బుల్లో 90% పైగా అనారోగ్య సమస్యలు ఆహారపు అలవాట్లతోనే వస్తున్నాయని బీపీ ,షుగర్ థైరాయిడ్ క్యాన్సర్ మొదలుకొని నడుం నొప్పి మోకాళ్ల నొప్పులు స్త్రీల హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్ నుండి సైనసైడ్ అల్సర్ కిడ్నీ లివర్ ఫెయిల్యూర్ ఈకోవకే చెందినవని అన్నారు. వీటన్నింటికీ ఆహారపు అలవాట్లే ప్రధాన కారణమని అంతేకాకుండా ప్రకృతి నియమాలు తలకిందులు అయ్యాయన్నారు. అడవుల నశించిపోయాయని మరోవైపు కల్తి రాజ్యమేలుతుందన్నారు. సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించేందుకు మంచి డైట్ తో ముందుకు వస్తుందని అందులో భాగంగా దీక్షలు సైతం చేపట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి ఆరోగ్యంపై సభలు నిర్వహించాలని చేసిన నిర్ణయం మేరకు ఇల్లందులో స్థానిక అయితా ఫంక్షన్ హాల్ నందు ఈనెల 23న బుధవారం ప్రకృతి ఆరోగ్యసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలకు ఆరోగ్యాభిలాషులు ప్రకృతి అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు



కారేపల్లి ,ఎన్ 45 న్యూస్ :ఈ నెల 27న వరంగల్లోని ఎల్కతుర్తిలో జరిగే బీ.ఆర్.ఎస్ బహిరంగ సభకు వైరా నియోజకవర్గం నుండి భారీగా ప్రజలు తరలివెళ్లేందుకు స్థానిక పార్టీ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కారేపల్లి క్రాస్రోడ్లో గల మాజీ వార్డు సభ్యుడు సిద్దంశెట్టి నాగయ్య నివాసంలో సోమవారం రాత్రి బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభకు వచ్చే కార్యకర్తలు. ప్రజలు, అభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. పార్టీ ఏర్పడి రెండున్నర దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా 25 సంవత్సరాల గులాబి పండుగ వేడుకల్లో ప్రతీ ఒక్కరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సభకు వెళ్లే రోజు ప్రతీ గ్రామంలో గులాబీజెండాలను ఎగురువేయాలన్నారు. ఈసమావేశంలో ఆత్మకమిటీ వైరా నియోజకవర్గ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ సొసైటీ సభ్యుడు ఆడప పుల్లారావు, బీఆర్ఎస్ నాయకులు బానోత్ రాందాస్ నాయక్, దాచేపల్లి కృష్ణారెడ్డి, మద్దెబోయిన సత్యనారాయణ, సిద్దంసెట్టి పెద్దనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూతపడ్డ పాఠశాలను నూతనంగా ప్రారంభించిన ఎమ్ఈఓ.



బయ్యారం,ఎన్ 45 న్యూస్-

బయ్యారం మండలం కొత్తూరు హెచ్ సి,కొత్త ఇర్సులాపురం గ్రామంలో సుమారు ఏడు సంవత్సరాల నుండి పిల్లలు లేక మూతపడ్డ పాఠశాలను సోమవారం బయ్యారం మండల ఎమ్ఈఓ దేవేంద్ర చారి చేతుల మీదుగా ప్రారంభించారు. నూతనంగా 23 మంది విద్యార్థులతో ఆ పాఠశాల పునః ప్రారంభమైంది. ప్రభుత్వ అధ్యాపకులు బాణోత్ రాజు,బేబీ దంపతులు తమ సోషల్ సర్వీస్ లో భాగంగా మండల ఎంఈఓ ని కో ఆర్డినేషన్ చేసుకొని గ్రామాలలో పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరిస్తు సుమారు రెండు వారాలు డోర్ టు డోర్ ప్రచారం చేసి విద్యార్థుల ఇంటికి వెళ్లి పిల్లలను పాఠశాలలో చేర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రు నాయక్, ఇరుసులాపురం ఎచ్ఎమ్ శోభన్,రాజు, రామకృష్ణ ,గోవర్ధన్, వెంకటేశ్వర్లు,బేబీ,గ్రామ పెద్దలు ఐలన్న,వీరన్న కృష్ణ,నరేష్, లింగన్న,లివిన్ విజయ,అరుణ, మైబుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పంద కార్మికులకు సి.యం.పి.యఫ్ వివరాలు (స్లిప్స్) అందించిన జి.యం







ఇల్లందు ,ఎన్ 45 న్యూస్: జిఎం కార్యాలయము నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఇల్లందు ఏరియాలో పనిచేయుచున్న ఒప్పంద కార్మికులు 2022-23 సంవత్సరం వరకు తమ సి.యం.పి.యఫ్ ఖాతా నందు జమ అయిన డబ్బులకు సంబంధించిన సి.యం.పి.యఫ్ ఖాతా మార్చి 2023 నాటికి ముగింపు మొత్తం (స్లిప్స్) వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒప్పంద కార్మికులు అందరూ కూడా సి.యం.పి.యఫ్ రికవరీ అయ్యే విధంగా చూసుకోవాలని దానివల్ల కలిగే ప్రయోజనాలు ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలని, అదే విధంగా సి.యం.పి.యఫ్ ఖాతా నందు ఉన్న మొత్తము ఉద్యోగులు తెలుసుకునే విధంగా నూతన విధానాలను అవలంబిస్తామని తెలిపారు. తదుపరి కాంట్రాక్ట్ ఉద్యోగులకు సీఎంపీఎఫ్ కు సంబంధించిన రిఫండ్ క్లెయిమ్స్ పొందిన వారికి జియం గారి చేతులమీదుగా పే ఆర్డర్లు ఇవ్వడం జరిగింది . తదనంతరం ల్యాబ్ టెక్నీషియన్ గా ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగికి ప్రసూతి సెలవు జారీచేయించి సంభందిత రుసుమును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ జి ఎం(ఐఇడి) యం.గిరిధర్ రావు ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, డీజీఎం పర్సనల్ మోహన్ రావు, డీజీఎం సివిల్ రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, పర్చేస్ ఆధికారి దిలీప్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆధికారి అంజి రెడ్డి, ఎస్ సి (సివిల్) ఆర్.వెంకటేశం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ సాయి స్వరూప్, అజయ్ గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ సారయ్య ప్రాతినిధ్య సంఘం నుంచి జి.సత్యనారాయణ, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు